www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 జనవరి 2025

5

కాకినాడ

నేటి నుంచి చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 4 నుంచి 11 వరకూ జరిగే చేనేత వస్త్ర ప్రదర్శనను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. చేనేత పరిశ్రమ తరతరాలుగా అభివృద్ధి చెందిన గొప్ప సాంస్కృతిక వారసత్వమని, ఇది జీవనోపాధి కార్యకలాపాలతో పాటు మానవ సృజనాత్మకతను ప్రదర్శించే గొప్పమార్గం చేనేత రంగం యొక్క ప్రత్యేక లక్ష్యమని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత రంగం కాకినాడ జిల్లాకు సంబంధించి ఉప్పాడ జాంధానీ చీరలు సాంస్కృతిగా, కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. ఎపి ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత పరిశ్రమల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. నేత కార్మికుల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.

పెరిగిన చలిగాలుల తీవ్రత

- వాతావరణంలో మార్పులు
- అనారోగ్య సమస్యలతో జనం విలవిల

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాపై చలి పులి పంజా విసురుతోంది. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా చలి గాలుల తీవ్రత బాగా పెరిగింది. ఉదయం ఎనిమిది గంటలు దాటినా ప్రజలు బయటకు రావడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. పొగమంచు పూర్తిగా కమ్ముతోంది. దానికి తోడు చల్లని గాలులు వీస్తుండడంతో ఎముకలు కొరికే చలి ప్రజలను వణికిస్తోంది. గతేడాది ఇదే రోజుల్లో రాత్రి వేళల్లో 22 నుండి 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా ఇప్పుడు 20 నుంచి 19 డిగ్రీలకు పడిపోతున్నాయి. శుక్రవారం 19 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో కూడా ఇదే కొనసాగే అవకాశం కనిపిస్తోంది. దీంతో బయటకు రావాలంటే పిల్లలు, వృద్ధులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం అనారోగ్య సమస్యలు ఎక్కువగా బయట పడుతున్నాయి.

కమ్ముతున్న పొగ మంచు

చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు పొగమంచు కురుస్తుండటంతో తెల్లవారుజాము నుంచి 7 గంటల వరకూ రహదారుల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. నిత్యం పలువురు చిరు వ్యాపారులు సొంత గ్రామాల నుండి వివిధ వ్యాపారాల కోసం మండల, మున్సిపల్ కేంద్రాలు, నగరాలకు రాకపోకలు సాగిస్తుంటారు. సైకిళ్ళ, మోటారు వాహనాలపై రావాల్సి వస్తుండడంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మంచు ధాటికి బైకులు, పెద్ద వాహనాలు నడపటం డ్రైవర్లకు కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పొగమంచు వల్ల తరచూ ప్రమాదాలు సంభవిసున్నాయి. ముఖ్యంగా పెద్దాపురం వైపు నుంచి రాజానగరం వెళ్లే ఎడిబి రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ పనుల వల్ల ఎక్కడికక్కడ రోడ్డు పెద్ద పెద్ద గుంతలుగా దర్శనమిస్తోంది. దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కాకినాడ రూరల్ అచ్చంపేట నుండి బీచ్‌కు వెళ్లే రహదారులపై కూడా ఎక్కువగా పలు సందర్భాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఎముకలు కొరుకుతున్న చలి

పగటిపూట ఉష్ణోగ్రతలు 27 నుండి 28 డిగ్రీల వరకూ నమోదవుతుండగా రాత్రి వేళల్లో మాత్రం 20 నుంచి 19 డిగ్రీలకు పడిపోతున్నాయి. దీంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి క్రమంగా పెరుగుతున్న చలి తీవ్రత ఉదయం 8 గంటలు దాటినా తగ్గడం లేదు. ఈ చలి తీవ్రత రాబోవు రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందంటున్నారు.

చలి తీవ్రత అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో స్వెట్టర్లకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. దీనికి తోడు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విక్రయదారులు అధిక ధరలకు వీటిని అమ్ముతున్నట్లు వినియోగదారులు వాపోతున్నారు. జిల్లాలో కాకినాడ నగరంతో బాటు మున్సిపల్ కేంద్రాల్లో భారీగా స్వెట్టర్ల అమ్మకందార్లు పెద్ద సంఖ్యలో దుకాణాలను నెలకొల్పి వ్యాపారాలు సాగిస్తున్నారు. చలి తీవ్రతను దష్టిలో ఉంచుకుని పలువురు వాటి కొనుగోలుకు క్యూ కడుతున్నారు.

పొంచిన వ్యాధుల భయం

ఈ చలిలో వ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని వైద్యులు చెబుతున్నారు. చలి వల్ల ఊపిరితిత్తులు కొంత ఆయాసానికి గురవుతాయి. చర్మం పగుళ్ల బారడం ఆరంభమవుతుంది. మిగతావారితో పోలిస్తే చలికాలం పసికందులు, వద్ధులకే సమస్యలెక్కువ. ఈ కాలం వీళ్లల్లో రెసిస్టెన్స్ లోపించి ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గుతుంది. దగ్గుతో కఫాన్ని బయటికి తెప్పించే శక్తి లేకపోవటం వల్ల ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ ఎక్కువవుతుంది. వద్దుల్లో ప్రత్యేకించి ఆర్థరైటిస్ ఉంటే ఎముకలు మరింత బిగుసుకుపోయే ప్రమాదం ఉంది. కదలికలు తగ్గి కొన్నిసార్లు పట్టుతప్పి పడిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. పసికందులను చలిగాలి సోకకుండా వెచ్చగా ఉంచాలి. స్వెటర్లు, మెత్తని రగ్గులు వాడాలి. చలికాలంలోనే గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉంటాయి. ఉష్ణోగ్రత పడిపోయినప్పుడు రక్తనాళాలు మూసుకుపోయి, రక్తాన్ని శరీర భాగాలకు పంపిణీ చేయడం గుండెకు కష్టమవుతుంది. ఈ స్థితిలో గుండె రక్తాన్ని పంపిణీ చేయడానికి ఎక్కువగా శ్రమిస్తుంది. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. ప్రత్యేకించి వృద్ధుల్లో సిస్టాలిక్, డయాస్టాలిక్ రక్తపోట్లు రెండూ పెరుగుతాయి. ఆస్తమా వ్యాధిగ్రస్తులై ఉంటే వారిలో చల్లగాలి వల్ల శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి.

మరిన్ని గిడ్డంగుల నిర్మాణానికి ప్రాధాన్యత

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - సామర్లకోట

మార్కెట్ కమిటీ స్థలాల్లో రైతులు ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు మరిన్ని గిడ్డంగులు నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం సామర్లకోటలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నిర్మించిన నూతన గిడ్డంగుల సముదాయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. రూ.10.3 కోట్ల వ్యయంతో 3.94 ఎకరాల విస్తీర్ణంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ గిడ్డంగిని నిర్మించారు. పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి అచ్చెన్నాయుడు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలు విజ్ఞతతో ఓటు వేసి వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని తిరిగి బతికించారని, 22 మంది ఎంపీలను గెలిపించడంతో కేంద్రంలో మన గౌరవం పెరిగి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ, సూపర్ సిక్స్ హామీలన్నిటినీ ఒక్కటొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.5 వేల కోట్ల నిధులతో గ్రామాల్లోని రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని, రూ.1200 కోట్ల నిధులతో రాష్ట్రంలో గుంతలు పడిన రోడ్లన్నిటినీ ఈ సంక్రాంతి పండుగనాటికి చక్కదిద్దే పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. పాఠశాలలు తెరిచేలోపే లోపే తల్లికి వందనం కార్యక్రమం క్రింద రూ.15 వేల ఇవ్వనున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ యండి జి.సురేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పేరాబత్తుల రాజశేఖర్, కటకంశెట్టి ప్రభాకర్, అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్ (బాబు)పాల్గొన్నారు.

గిడ్డంగుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

వాలంటీర్ల నిరసన దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

ఎపి గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం పిలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలను సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ శుక్రవారం ప్రారంభించారు. ఈ నిరసన దీక్షకు ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరావు మద్దతు తెలిపి మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారం పొందాక మరొక మాట మాట్లాడడం చంద్రబాబు అలవాటేనని విమర్శించారు. తక్షణం వారందరినీ రెన్యూవల్ చేసి, 10వేలు వేతనం చెల్లించాలని, 6 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలను సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి నిమ్మరసం ఇచ్చి మొదటి రోజు విరమింప చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ వాలంటీర్ల పోరాటానికి మద్దతు తెలిపారు. వి.చిట్టితల్లి, టి.ఆశ, వి.ప్రశాంతి, జె.రామాయమ్మ, సిహెచ్.అప్పారావు, ఎస్‌కె.అయేషా బేగం, కె.దుర్గ, ఆర్.సత్యసౌందర్య, ఆర్.వరలక్ష్మి, ఎ.ప్రకాష్, వి.శ్రీను దీక్షలలో పాల్గొన్నారు.

వాలంటీర్ల దీక్షలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

5 నుంచి యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్వర్ణోత్సవ మహాసభలను కాకినాడ నగరంలోని పిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. కాకినాడలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగం ద్వారానే సమాజంలో సమానత్వ భావనను అభివృద్ధి చేయగలమని తెలిపారు. యుటిఎఫ్ స్థాపించిన 50 ఏళ్లలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం ఎంతో కృషి చేసిందని, ఎన్నో పోరాటాలు చేసి ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పెంపొందించడానికి కృషి చేసిందని తెలిపారు. అప్రెంటిస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, కౌన్సెలింగ్ విధానం అమలు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేలు, నెలవారీ ప్రమోషన్లు, పిఆర్‌సిలు, డిఎలు సాధించుకోవడంలో యుటిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. ఒకవైపు ప్రభుత్వ నిర్బంధం ఎదుర్కొంటూనే, నిరంతరం పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి దాని కనుగుణంగా నికరంగా ఉపాధ్యాయుల పక్షాన, ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడం పక్షాన యుటిఎఫ్ నిలబడిందన్నారు. అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి లాంటి ఎందరో త్యాగధనులు నిర్మించిన ఈ సంఘం, నేటికీ చెక్కు చెదరకుండా ఉండటానికి కారణం ప్రభుత్వ సమాజాన్ని మిళితం చేయడమేనని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి.నాగేశ్వరరావు, టి.రవి చక్రవర్తి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.టివి.సుబ్బారావు, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవి.సాయిరామ్, సిహెచ్.సూరిబాబు, టి.సీతారామ్, బి.నూకరాజు, వివి.రమణ, ఎన్.గోవిందరాజులు, ఆర్.జయప్రకాష్, పి.రాజుబాబు పాల్గొన్నారు.

శ్యామలను అభినందిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

150 కిలో మీటర్లు ఈదిన స్విమ్మర్ శ్యామల

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు సముద్రంలో 150 కిలో మీటర్లు ఈతకొడుతూ కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌కు స్విమ్మర్ గోలి శ్యామల శుక్రవారం చేరుకున్నారు. సముద్రాలలో ఎన్నో సాహస యాత్రలు చేసిన శ్యామల విశాఖ నుండి కాకినాడకు ఈదుతూ చేరుకున్నారు. ఈ నెల 29న ప్రారంభమైన సాహస యాత్ర ఆరు రోజుల పాటు సాగింది. కాకినాడకు చేరుకున్న శ్యామలకు కాకినాడ సీపోర్టు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. శ్యామలకు పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ భావన, సీ పోర్ట్సు సిఇఒ మెర్ల మురళీధర్, స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు పెద్దిరెడ్డి సతీష్, ఇరుసుమల్ల రాజు ఘన స్వాగతం పలికారు.

రోటరీ క్లబ్‌కు ఫ్యాన్ల అందజేత

ప్రజాశక్తి -కరప

కరప గ్రామంలోని మహాత్మా జ్యోతీరావు పూలే వెల్ఫేర్ హాస్టల్‌కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 15 ఫ్యాన్‌లు అందజేసినట్టు కరప గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు తెలిపారు. ప్రిన్సిపల్ కెవి.రామకృష్ణారావుకు వీటిని అందజేస్తామని తెలిపారు.

కార్టూ'నిజం'

ఖైదీలతో కిక్కిరిసిన కారాగారం

విశాఖ కేంద్ర కారాగారం పరిమితి 914 మంది మాత్రమే. ప్రస్తుతం 2,078 మంది జైల్లో ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తున్న సిఐ శ్రీనివాసరావు

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

రానున్న సంక్రాంతి పండుగలో సంప్రదాయ క్రీడలే ముద్దని జూద క్రీడలు వద్దని పిఠాపురం సిఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కొమరగిరిలో క్రికెట్ టోర్నమెంట్‌ను పిఠాపురం సిఐ శ్రీనివాస్, కొత్తపల్లి ఎస్ఐ వెంకటేష్ ప్రారంభించారు సంక్రాంతి పండుగలో కోడిపందేలు, గుండాట, పేకాట ఆడితే నేరమని, జూదాలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పూజలు నిర్వహించారు. వేద పండితులు అర్చన నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాదులు, సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు. అనంతరం పులిహోర, ప్రసాదం పంపిణీ చేశారు.

త్రో బాల్ టోర్నీలో ఆదిత్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీకి చెందిన ఐఎంసిఎ విద్యార్థి బి.మౌనేష్ సీనియర్ ఇంటర్నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో జట్టు రన్నర్ అప్ స్థానం సాధించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేవలం విద్యార్థి వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా ఆదిత్య సంస్థ క్రీడా పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేసిన మౌనేష్‌ను ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రామశ్రీ, ఐఎంసిఎ విభాగాధిపతి డాక్టర్ ఎం.వంశీ కృష్ణ అభినందించారు.

ఎస్ఎమ్‌సి పదవి బాధ్యతాయుతమైనది

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్కూల్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఎంతో బాధ్యత కూడుకున్న పదవులని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ ఒకరోజు శిక్షణ తరగతులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు అలంకారంగా కాకుండా బాధ్యతతో నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. చైర్మన్‌లకు పాఠశాల అభివద్ధి ప్రణాళికలు తయారీ, సామాజిక తనిఖీ, సమావేశాల నిర్వహణ వంటి బాధ్యతలను బి.అబ్బాయి వివరించారు. ఎంఇఒ-2 కె.వరలక్ష్మి రిసోర్స్ పర్సన్స్ ఉన్నారు.

సావిత్రీబాయి ఫూలేకు ఘన నివాళి

దేశంలో ప్రథమ ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే 193వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆమెకు ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక సుందరయ్య భవనంలో దళిత సంఘం నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు కెఎస్.శ్రీనివాస్, కె.సింహాచలం జి.సత్యానందం, మోర్త రాజశేఖర్, జిజిహెచ్ మెస్ కార్మికుల సంఘం నాయకులు అనపర్తి ఏడుకొండలు, ఎంకెఎంకెఎస్ నాయకులు యుఎస్ఎన్.రెడ్డి సావిత్రీ బాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పెద్దాపురం శ్రామిక మహిళా సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో మిరపకాయల వీధిలోని అంగన్వాడి కేంద్రంలో సావిత్రీబాయి పూలేకు ఘనంగా నివాళులర్పించారు. టిఎల్.పద్మావతి అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి మాట్లాడారు. ఈ సభలో సావిత్రి, చంటమ్మ, మామిడి సత్యవేణి పాల్గొన్నారు. మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు జి.జ్యోతిర్మయి, లక్ష్మిని ఘనంగా సన్మానించారు.

సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ ఘనంగా నివాళులర్పించారు. టికెఎస్‌వి.లక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయినులు కె.అరుణ, ఎఎల్‌వి.కుమారి, డివిఆర్ఎన్.వల్లి, ఎ.శ్రీవల్లి, బి.శ్రీలక్ష్మి, బేబీరాణి, పిఎస్.లక్ష్మి, శేషారత్నం, వి.రాజు, కెవి.సత్యనారాయణ, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరప ఐద్వా మండల మహిళా అధ్యక్షురాలు బి.గంగాభవాని గంటాలమ్మ గుడి వద్ద అంగన్వాడీ సెంటర్లో, రామకంచిరాజు కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో నివాళ లర్పించారు. ఆర్.వెంకటలక్ష్మి, ఎంపిహెచ్ఒ రెహానా, హెల్త్ అసిస్టెంట్ రామచంద్రరావు, మహాలక్ష్మి, లోవలక్ష్మి, మంజు, మాధవి, జ్యోతి, పార్వతి, వీరమ్మ పాల్గొన్నారు.

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత నివాళులర్పించారు.కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ కె.శ్రీలక్ష్మి, కమిటీ సభ్యులు సిహెచ్ పుష్ప, మేరీ రోజ్‌లీనా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రగాఢ ప్రయాగమూర్తి, అధ్యాపకులు వీరభద్రరావు, సతీష్ విద్యార్థులు ఉన్నారు.

పిఠాపురం నండూరి ప్రసాదరావు భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కె.మణి, సిఐటియు నాయకులు కె.చిన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు, నాగేశ్వరరావు, జి.వీరబాబు, మణికంఠ, ఎస్.అరుణకుమారి, వి.నాగు, సూర్యనారాయణ, ఎస్.శ్రీను, అప్పారావు పాల్గొన్నారు.

శంఖవరం ఎస్ఎఫ్ఐ శంఖవరం మండలం అధ్యక్షులు లలిత ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపల్ వెంకట్ సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే గురించి పలు విషయాలను విద్యార్థులకు వివరించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భద్రరావు, సూరిబాబు, ఎస్‌వి.ప్రసాద్, మాణిక్యమ్మం, రాజ్యలక్ష్మి, గోవిందు, ఎస్ఎఫ్ఐ నాయకులు లావణ్య, రేష్మ, మౌనిక, భాస్కర్, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.దారా వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రీ బాయి పూలే విగ్రహాన్ని దారా లక్ష్మీ పార్వతి ఆవిష్కరించారు. శిలాఫలకాన్ని సర్పంచ్ ఎస్.కుమార్ రాజా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి టిడిపి నాయకులు ఆర్.చిట్టిబాబు, బి.సత్తిబాబు పాల్గొన్నారు.

జగ్గంపేట స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు టివిఎస్ రంగారావు ఇచ్చిన సావిత్రీ బాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆర్‌పిఐ నాయకుడు పులి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జగ్గంపేట ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.పూర్ణిమ, డాక్టర్ బి.సూరిబాబు, డాక్టర్ శ్రీరామ్, ఎస్ఎ.గఫూర్, ఉయ్యూరు నాని, వియ్యపు అప్పలస్వామి, పంచికట్ల రామకృష్ణ, టిఎన్‌యుఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.కృష్ణమోహన్, విఎస్ఎన్.మూర్తి, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాళ్లరేవు విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

కాకినాడలో నివాళులర్పిస్తున్న వామపక్ష ప్రజా సంఘాల నాయకులు

జగ్గంపేటలో సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ అనంతరం టీచర్లకు సన్మానం

శంఖవరంలో సావిత్రీబాయి పూలే విగ్రహన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీపార్వతి

నిరాహార దీక్షలో పాల్గొన్న జీడి పిక్కల కార్మికులు

49వ రోజుకు జీడిపిక్కల కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

చిన్నింపేట జీడిపిక్కల కార్మికులు నిరసన శుక్రవారం 49వ రోజుకు చేరుకుంది. కార్మికులు యాజమాన్య, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఫ్యాక్టరీ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యం చట్ట వ్యతిరేకంగా పరిశ్రమను మూసివేసి వెళ్లిపోయిందని, అనుమతులు లేకుండా మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. పలుసార్లు అధికారులకు, నాయకులకు మొర పెట్టుకున్నా వారిలో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఉపాధి కాపాడాలని ఉన్న పరిశ్రమను అవసరమైతే ప్రభుత్వం తీసుకొని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎ.వీరబాబు, గోవిందు, కృష్ణారావు, ధర్మాజీ, ఒ.దుర్గప్రసాద్, గోపి, లోవరాజు, శివ,జయలక్ష్మి, అన్నపూర్ణ, ఒ.దుర్గ, చంటి, శివాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్శిటీని సందర్శించిన సినీ ప్రముఖులతో చైర్మన్ శేషారెడ్డి

'ఆదిత్య'ను సందర్శించిన సినీ ప్రముఖులు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీని శుక్రవారం తెలుగు సినీ ప్రముఖులు సందర్శించారు. ప్రముఖ దర్శకుడు బి.గోపాల్, ఎ.కోదండ రామిరెడ్డి, సినీ ఛాయాగ్రాహకుడు డాక్టర కెఎల్.నారాయణ, ఎస్.గోపాల్ రెడ్డి, ప్రముఖ సంగీత దర్శకులు కోటి తదితరులు ఆదిత్య యూనివర్సిటీని సందర్శించారు. వీరికి ఆదిత్య అధినేత యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకతి ఒడిలో ప్రశాంత వాతావరణంలో ఉన్న ఆదిత్య యూనివర్సిటీ ఎంతో బాగుందని, ఇది అనతి కాలంలోనే భారత దేశంలోనే గొప్ప యూనివర్సిటీగా పేరు ప్రతిష్టలు పొందుతుందని తెలిపారు.

నేరాలు ఘోరాలు

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

ప్రజాశక్తి - రామచంద్రపురం

దళిత యువకునిపై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇవి.. తాటిపల్లి గ్రామానికి చెందిన రమేష్ వ్యవసాయ పనులు నిమిత్తం కట్ట గోవిందు పొలం సరిహద్దులో ఉన్న సమయంలో కట్టా గోవిందు, కట్టా రాజా, మేడిశెట్టి ఇజ్రాయిల్ అను వ్యక్తులు దాడి చేసి అతని మోటార్ సైకిల్ పై పెట్రోల్ పోసి నిప్పంటి నచ్చినట్లు ఎస్ఐ వివరించారు. .ఈ సంఘటన లో బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని దీనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి ఇన్‌ఛార్జి డిఎస్‌పి టిఎస్ఆర్‌కె. ప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి గైట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడుకు చెందిన మంగం భరత్ చంద్ర(29), గొల్లపల్లి నాగేంద్ర బైకుపై శుక్రవారం ఉదయం కాకినాడ నుంచి తొర్రేడు వెళ్తున్నారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి చేరుకునే సరికి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో భరత్ చంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన నాగేంద్రను 108లో రాజమహేంద్రరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

కత్తితో బెదిరించి దోపిడీ చేసిన వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

కత్తితో చంపుతామని బెదిరించి దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 2న మధ్యాహ్నం ఉప్పాడ రైల్వే గేట్ దగ్గర పూర్ణా అన్నపూర్ణ థియేటర్ రోడ్డు సందులో లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన బి.వెంకటరమణను ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి కత్తితో చంపుతామని బెదిరించి ఆయన వద్ద నుంచి ఒక బంగారం గొలుసు, రూ.500 బలవంతంగా లాక్కుని పరారయ్యారు. దీనిపై అందిన ఫిర్యాదుపై ఎస్ఐ మణికుమార్, సిబ్బంది స్థానిక రథాలపేటకు చెందిన పి.గంగాధర్, మంగితుర్తి గ్రామానికి చెందిన డి.ఆనంద్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుండి బంగారం గొలుసు రికవరీ చేశామని, కత్తిని, బైకును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ ఐ మణికుమార్, సిబ్బంది ఉన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని చందుర్తిలో పుష్కర కాలువ నుంచి ఇంటి పునాది లోనికి అని అక్రమంగా తరలిస్తున్న రెండు గ్రావెల్ ట్రాక్టర్లను శుక్రవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని లచ్చిరెడ్డిపాలెంలో కాకినాడ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలతో తుని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై.పట్టాభి చౌదరి తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సారా తయారీకి ఉపయోగపడే 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న సిఐ దొరరాజు

అశ్లీల నృత్యాల కేసులో 13మంది అరెస్ట్

ప్రజాశక్తి- మండపేట

మండపేటలో అశ్లీల నృత్య ప్రదర్శన కేసులో 13 మందిని అరెస్టు చేశామని మండపేట టౌన్ ఇన్‌ఛార్జి సిఐ పి.దొరరాజు తెలిపారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో టౌన్ ఎస్ఐ హరికోటిశాస్త్రితో కలిసి శుక్రవారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 31వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో స్థానిక గొల్లపుంత రోడ్డులోని ఆర్ఆర్ ఓం సిటీ లేఔట్‌లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్య ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 2న తమకు అందిన విశ్వసనీయ సమాచారం, వీడియోల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు సాగించామన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు వేల్పుల ముత్తు, దొమ్మేటి శంకర్రావు, తోట వీరవెంకటసత్యనారాయణ, కొప్పిశెట్టి కిరణ్‌కుమార్, నాగల దుర్గారావు, కొత్తపల్లి కళ్యాణ్‌కుమార్, పెనుమర్తి విజయసత్యఆనందచౌదరి, మెర్ల వెంకటేశ్వరరావు, చెల్లి మురళీబాబు, యర్రంశెట్టి సర్వేష్‌లను అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు హిజ్రాలను సైతం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరికి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ఈ కేసులో కొమ్ము రాంబాబు, పాలచర్ల శ్రీ హరిలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

బందపురం హైవే వద్ద డివైడర్‌ను ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కం సుశీల్‌తేజస్ తన స్నేహితుడు పొట్రూ లోకేష్‌తో కలిసి మోటార్ వాహనంపై విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళు న్నారు. వేగంగా నడపడంతో బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో జక్కం సుశీల్‌తేజస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు

సకాలంలో రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎంఎస్ఎంఇ, కౌలు రైతులు, పిఎంఇజిపి, విశ్వకర్మ యోజన పథకాల అర్హులందరికీ బ్యాంకర్లు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని డిసిసి, డిఎల్ఆర్‌సి కమిటీ నిర్ణయించింది. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో డిసిసి, డిఎల్ఆర్‌సి కమిటీ సమావేశంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, పరిశ్రమలు, జౌళి, మెప్మా శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో సాంప్రదాయ కుల వృత్తిదారులు, హస్త కళాకారులు తమ వ్యాపారాన్ని బలోపేతం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై ప్రజల్లో విస్తత అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 15 వేల మంది స్టేజ్-2 శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. మార్కెట్ లింకేజ్ సపోర్ట్, స్కిల్ ట్రైనింగ్, నిర్దిష్ట ట్రేడ్‌లలో నిమగ్నమైన చేతివృత్తుల వారికి డిజిటల్ లావాదేవీలపై విస్తత అవగాహన కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. డిఆర్ఒ జె.వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకుల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రైతులు రబీ సీజన్‌లో అవసరమైన విత్తనాలు, మందులు, ఎరువులు కొనుగోలు నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బ్యాంకర్లు చొరవ చూపి రైతులకు, కౌలు రైతులకు రుణాల మంజూరు చేయలన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుసంవరర్థక శాఖ ద్వారా పాడి పరిశ్రమపై ఆధారపడిన వారికి కూడా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరం 26,916 సంఘాలకు రుణాలుగా రూ.17,29.46 కోట్ల రుణాలు అందించాల్సి ఉండగా ఇప్పటివరకూ రూ.11,558 సంఘాలకు రూ.759.94 కోట్లు మాత్రమే లక్ష్యాన్ని సాధించారని, మిగిలిన వాళ్లకు కూడా రుణాలు అందించాలని ఆయన సూచించారు. జిల్లాలోని టిడ్కో గృహాలకు సంబంధించిన రుణాలు గ్రౌండింగ్ చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అన్నిటిని త్వరితగతిన గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని డిఆర్ఒ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ఎస్‌వి.ప్రసాద్, నాబార్డ్ ఎజిఎం వై.సోమునాయుడు, ఆర్‌బిఐ ఎల్‌డిఒ పి.పూర్ణిమ, యుబిఐ కన్వీనర్ కె.సాయిమనోహర్, పరిశ్రమల శాఖ జిఎం సిహెచ్.గణపతి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డిసిసిబి సిఇఒ ఆర్‌వి.నరసింహరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ జె.వెంకటరావు

బాలికల ఆరోగ్యం, రక్షణ ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కాజులూరు, సామర్లకోట

కిశోరి బాలికల అభివృద్ధి, రక్షణ ప్రభుత్వ ధ్యేయం అని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి కె.ప్రవీణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిడిపిఒ వి.మాధవి అధ్యక్షతన శుక్రవారం గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.ప్రవీణ మాట్లడుతూ బాలల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నట్టు తెలిపారు. కిశోరీ వికాసం ద్వారా గ్రామ స్థాయిలో బాలలతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి బాలల చట్టాలు పరిరక్షణ అంశాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ జె.రాంబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలల పట్ల వివక్ష తీవ్ర రూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువ అవుతున్నాయని, బాలలను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. దీనిలో భాగంగా కిశోరి బాలికా వికాసం కార్యక్రమంపై పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మహిళా కార్యదర్శులు, విద్యాశాఖ, ఎఎన్ఎంలకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు, యుక్త వయసులో రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్యం, జీవనోపాధిపై బాల బాలికలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధికారి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కిశోరి వికాసంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ బి.శ్రీనివాస రావు, ఎపిఎం కె.సురేష్, ఐసిడిఎస్ విస్తరణాధికారులు పి.కనకరత్నం, ఎంఎస్.నళిని, ఎస్‌బి.మాణిక్యాంబ, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సామర్లకోట కిశోరి బాలబాలికల అభివృద్ధి, రక్షణే ధ్యేయంగా ఐసిడిఎస్ పనిచేస్తోందని సిడిపిఒ జి.ఉష అన్నారు. శుక్రవారం సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ సిబ్బందికి, మహిళా సంరక్షణ కార్యకర్తలకు, అంగన్వాడీలకు కిశోరి వికాసంపై శిక్షణ ఇచ్చారు. వేట్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వై.హిమావతి, డాక్టర్ పరదేశి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-1 వై.శివరామకృష్ణయ్య, ఎఒ సతీష్, నిర్మలా కుమారి, వీరలక్ష్మి, ఎన్.ఉమాదేవి, ఎ.మంగ, ఎండి సుల్తానా బీబీ పాల్గొన్నారు.

మద్యం అమ్మకాల తీరుపై నిరసన

ప్రజాశక్తి-పిఠాపురం

నూతన సంవత్సరం పేరు చెప్పి ప్రభుత్వం అర్ధరాత్రి 2గం వరకు మద్యం అమ్మకాలు జరిపిన తీరను నిరసిస్తూ మద్యపాన వ్యతిరేక ప్రచార సమితి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని అన్నపూర్ణ తల్లి పిల్లల హాస్పిటల్ అధినేత డాక్టర్ పిఎస్.రాజు, పిఠాపురం మహారాజా నయిన బాబు, పివి.రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యపానం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. నేటి యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. నేటి యువతరం వీటికి బానిసయి ఎంతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. నిరాహార దీక్షలకు మద్దతు తెలపడానికి వచ్చిన పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం కొనుగోళ్లు అమ్మకాలు సేవించేవారు ఎక్కువైనట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించిన గణాంకాల ద్వారా వెల్లడవుతోందన్నారు. మద్యపాన వ్యతిరేక ప్రచార సమితి జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ, నాయకులు తలుపులియ్య మాట్లాడారు. ఈ దీక్షకు వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కోనేటి రాజు, కరణం విశ్వనాథం, రామకష్ణ, అప్పలరాజు, కొండేపూడి శంకర్రావు, సతీష్, పావని మద్దతు తెలిపారు. ఈ దీక్షల్లో కొమ్ము చినబాబు, చిన్నారి, అమత, భవాని, యేసమ్మ, రమేష్, నానిబాబు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాల తీరుపై నిరసన దీక్షలో పాల్గొన్న సభ్యులు

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు సంధ్యారాణి

ప్రజాశక్తి -కరప

పెద్దాపురప్పాడు హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని కె.సంధ్యారాణి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్టు హెచ్ఎం ఎస్ఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 5 నుండి 9 వరకు మహారాష్ట్ర జలగావ్‌లో 68వ ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో సంధ్యారాణి పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు బివివిఎస్‌వి.ప్రసాద్ తెలిపారు. ఈ అభినంద సభలో ఎంఇఒలు కెబి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ యాళ్ల నాగమణి పాల్గొన్నారు.

గ్రామంలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

బలరామపురంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో శుక్రవారం పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టారు సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామంలో అపరిశుభ్రత లేకుండా చేయడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్టు సర్పంచ్ పైలా సీత పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు పనులను పర్యవక్షించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని 4వ వార్డుకు చెందిన సిహెచ్.దుర్గాప్రసాద్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.92,858 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్మ అందజేశారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని, పేదల ఇంట్లో కష్టం ఎదురైనప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద కొడుకుగా ఆదుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గున్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కోట్ని శ్రీనివాసరావు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొన్న శ్రీనివాసరావు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో నిర్వాహకులు ఆయనను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పారు. జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించే ఆలిండియా సివిల్ కబడ్డీ పోటీల్లో శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. శ్రీనివాసరావును బోగిళ్ల మురళీ కుమార్, తాళ్లూరి వైకుంఠం, కొండపల్లి శ్రీనివాసరావు అభినందించారు.

ఘనంగా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ సాలిపేట మున్సిపల్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సిలు ఇళ్ల వెంకటేశ్వరరావు, కర్రి పద్మశ్రీ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, డిఇఒ పి.రమేష్ హాజరై వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. సైన్స్ లోగోను ఆవిష్కరించి జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ కుమార్‌కు అందజేశారు. జిల్లాలోని 21 మండలాల నుంచి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలకు చెందిన ప్రాజెక్టులను పరిశీలించి ప్రాజెక్టుల విశేషాలను విద్యార్థులతో ముచ్చటించి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పలు సందర్భాల్లో అశాస్త్రీయ విషయాలను తెలియజేస్తూ ఉంటారన్నారు. కానీ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎప్పుడూ విద్యార్థులకు శాస్త్రీయ అంశాలు మాత్రమే తెలియజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఒ పిల్లి రమేష్, ఉప విద్యాశాఖ అధికారి ఉమామహేశ్వరి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. డిఇఒ పి.రమేష్ మాట్లాడుతూ 21 మండలాల నుంచి 109 ప్రాజెక్టులు ఈ విద్యా వైజ్ఞానిక కార్యక్రమంలో ప్రదర్శించినట్టు తెలిపారు.

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

స్టడీ మెటీరియల్ అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కాజులూరు

దాతలు అందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెనుమళ్ళ జిల్లా పరిషత్ పాఠశాలలో తనుమల్ల సర్పంచ్ పోతుల భవాని యుటిఎఫ్ తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు భాను ప్రకాష్ మాట్లాడుతూ దాతలు అందించిన ఈ స్టడీ మెటీరియల్‌తో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.రవి కుమార్, వనుం వీరబ్రహ్మం, హెచ్ఎం శ్రీనివాస్, మధురిమ, శామ్యూల్, రమాదేవి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S. 92/2023

Between:
1) Chowdari Rajesh and another. .....Plaintiffs.
And:
1) Chowdari Adinarayana and 5 others. ...Defendants.
To,
D4) Chowdari Syamalarao, S/o late Narasimhappadu, Flat No: 303, Madhuravanam Apartments, Near Car Shed, Madhurawada, Visakhapatnam Town and District.
D5) Chowdari Venkata Satyanarayana, S/o late Narasimhappadu, C/o Door No: 3-20-4, Ramamohanraja Nagar, NR Kota, Kakinada, East Godavari District.

NOTICE

Please take notice that the above suit filed by the plaintiff against you for specific performance of agreement of sale, which stands posted to **27-01-2025** for your appearance and notice to you. So you pleased attend on the said date at about **10-30 A.M.**, before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

CHIGURUPALLI RAMA MOHAN
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9440116221.

నైపుణ్యాభివృద్ధి శిక్షణ ముగింపు

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఐదు రోజుల పాటు నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి సదస్సు శుక్రవారం ముగిసింది. ఇండియన్ కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్‌తో కలిసి నిర్వహించిన ఐదు రోజుల 'ఆర్కిటెక్చరల్ మోడలింగ్ యూజింగ్ రేవిట్'లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు దానమ్ నోయిలీ నేతృత్వంలో దాలి నాయుడు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముగింపు సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ పార్టిసిపెంట్స్‌ను తమ విభాగాల్లో స్కిల్స్ పెంపొందించడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ వైకెఎస్.సుబ్బారావు మాట్లాడుతూ 'రేవిట్' సాంకేతిక నిపుణులకు వివరణాత్మక, ఖచ్చితమైన సాంకేతిక డ్రాయింగ్‌ను రూపొందించడానికి ఉపయోగపడుతుందని సూచించారు. డీన్ అడ్మిన్ డాక్టర్ సుబ్బారావు, డీన్ ఐక్యుఎసి డాక్టర్ జి.సంజీవరావు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి నాగ సాయి మాట్లాడారు.

ఆయిల్‌పామ్ రైతులకు అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

యర్రంపాలెంలో ఆయిల్‌పామ్ రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం ఎఎస్.ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటలను వేసుకోవడం వల్ల అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ తోట పంట ప్రాముఖ్యత, ప్రత్యేకతల గురించి వివరించారు. కంపెనీ రైతులకు కల్పించే సదుపాయాల గురించి, పంటను ఆశించే చీడ పీడలు, వాటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఆదర్శ రైతు పాలకుర్తి ఆదినారాయణ మాట్లాడుతూ పామాయిల్ పంటలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడును సాధిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది ఎస్.వీర్రాజు, సిహెచ్.దుర్గాప్రసాద్, విఎఒ సుమిత్ర, ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

ప్రజాశక్తి-కాజులూరు, పెద్దాపురం

రైతాంగ సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని తహశీల్దారు ఎల్.శివకుమార్ కోరారు. శుక్రవారం గొల్లపాలెం సచివాలయంలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శివకుమార్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కరించుకుంటే సమస్యలు తొలగిపోతాయన్నారు. అనేకమంది మంది రైతులు చిన్న చిన్న విషయాల్లో పట్టింపులకు పోతున్నారని ప్రతి ఒక్కరూ సమస్యలు జఠిలం కాకుండా ఉంటే సమస్యలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సూర్యనారాయణమూర్తి, గ్రామ రెవెన్యూ అధికారులు సత్యనారాయణ, ఈశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేగేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దాపురం గ్రామీణ ప్రాంతాల్లో భూ సంబంధిత రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు సిహెచ్. వెంకటలక్ష్మి అన్నారు. జి.రాగంపేట సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. విఆర్ఒ వెంకటేశ్వరరావు, గ్రామ సర్వేయర్ స్ఫూర్తి, దేవళ్ల వరప్రసాద్, ఆరుమిల్లి బులిరాజు, జల్దాని సుబ్రహ్మణ్యం, మోటూరు వీరబాబు, నానబోయిన కళ్యాణ కుమార్, మండిపూడి ఏసుబాబు పాల్గొన్నారు. డివిజన్ పరిధిలో గ్రామాల వారీగా నిర్వహించిన రీ సర్వే గ్రామ సభలలో వచ్చిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని ఆర్‌డిఒ శ్రీరమణి అన్నారు. తన కార్యాలయంలో రీ సర్వే ఫిర్యాదుల పరిష్కార పురోగతిపై డివిజన్ పరిధిలోని డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, డిటి కాంతారావు, సామోరు, పాల్గొన్నారు.

పెద్దాపురంలో గ్రామసభలో పాల్గొన్న తహశీల్దారు

In the Court of the IInd Additional Junior Civil Judge at Kakinada
O.S. No.429/2020

Beetween :-
Canara Bank (Previously Syndicate Bank) Rep. by.itsSenior Branch Manager, Dairy farm centre, Branch, Kakinada **...Plaintiff**
and
Narla Srihari and another **... Defendants**
To
D1) Narla Srihari S/o. (Late) Adhinarayana,R/o. D.No.6-238/1, Income Tax Colony, Sarpavaram, Kakinada, Kakinada Dist.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని సార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2025** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆ రోజు ఉదయం గం॥**10:30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

V. Venkata Ramana Murthy
Advocate, Kakinada
Cell : 9866033899

IN THE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S. 390/2022

Between:
State Bank of India, Matam Center Branch, Samalkot represented by its Branch Manager **...Plaintiff**
And
1. Gampala Lakshmi Narayana
2. Chilaka Raju **...Défendants**
D2. Chilaka Raju, S/o Anjaneyulu, Hindu, Business, D.No.5-4-3, Agraharam, Pithapuram, East Godavari District.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2025** వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao
అడ్వకేట్, కాకినాడ సెల్ 9866211196

యానాం వార్తలు

ప్రదర్శనలో మొక్కలను పరిశీలిస్తున్న మల్లాడి కృష్ణారావు

ఫల పుష్ప ప్రదర్శన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

యానాంలో జనవరి 6,7,8 తేదీల్లో నిర్వహించే 21వ యానాం ప్రజా ఉత్సవాలు, 23వ ఫల పుష్ప ప్రదర్శన ఏర్పాట్లను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గతం కంటే మరింత ఆకర్షణీయంగా ఉండేందుకు పలు రాష్ట్రాల నుండి వివిధ రకాల మొక్కలను రప్పిస్తున్నారు. పూణే నుంచి తీసుకొచ్చిన మొక్కలను మల్లాడి పరిశీలించారు. ప్రజా ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పుదుచ్చేరి గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ప్రజాశక్తి - యానాం

యానాం అంబేద్కర్ నగర్‌లోని శ్రీ దీనపోషక సమాజంలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయుని, సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనపోషక సమాజంలో ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జనమిత్ర సంపాదకులు పొనుగుమట్ల విష్ణు మూర్తి మాట్లాడారు. ఈ సభలో విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు, విశ్రాంత పుదుచ్చేరి ఉన్నతాధికారి గిడ్డి బలరాం, విశ్రాంత బ్యాంకు అధికారి పండు సిద్దార్థ కుమార్, విశ్రాంత అధ్యాపకులు వలీబాబా, దుగ్గిదుర్తి అనిత, తదితరులు ప్రసంగించారు. నల్లా సూర్యప్రకాశరావు, కాకి నాగేశ్వరరావు, కోరుకొండ రాజేంద్రప్రసాద్, నక్కల సుబ్బన్న, గుర్రపు ప్రహ్లాదుడు, సికిలే జయరాం, సబ్బతి శ్రీనివాస్, పెట్టా హరి పాల్గొన్నారు.

దస్తావేజు పోయినవి

మా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, శ్రీనివాస నగర్, అంబేద్కర్ స్ట్రీట్, డో.నెం.2-11రు కాపురస్తులు దేరెడ్డి చంద్రశేకర్ గారి భార్య **దేరెడ్డి వెంకట లీలావతి** గారు మాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు ది.27-02-2013వ తేదీన కాకినాడ అర్బన్, రామకృష్ణారావుపేట నివాసితులు చిన్నపల్లి నరసింహారెడ్డి గారి భార్య చిన్నపల్లి తలుపులమ్మ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.**1869/2013** (SRO కాకినాడ)ను జిరాక్స్ నిమిత్తం ది.**01-01-2025**వ సం॥రం తేదీన మా క్లయింటు ప్లాస్టిక్ సంచిలో ఉంచుకొని వారి ఇంటి నుండి ఇంద్రపాలెం గ్రామం, ఇంద్రపాలెం బ్రిడ్జి దగ్గర గల నెట్ & నెట్ జిరాక్స్ షాపు దగ్గరికి వచ్చి చూసుకొనగా సదరు దస్తావేజు కనిపించలేదు.

కావున ఎవరికైనా ఈ దస్తావేజు దొరికిన యెడల నాకు గాని, మా క్లయింటుకు గాని అందజేయగలరు. అందజేసిన వారికి తగిన పారితోషకం యివ్వబడును.

గెద్దాడ వెంకట దుర్గా ప్రసాద్
అడ్వకేట్-నోటరీ, డో.నెం.65-1-6/1
నరసన్న నగర్, కాకినాడ-3, సెల్: 9440314677

IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE :KAKINADA
O.S. NO. 1248/2019

Between:-
Dadala China Satyanarayana, **...Plaintiff**
And
1. Mortha Abbulu,and another **...Défendants**
1. Mortha Abbulu, S/o Narasimhulu, Hindu, HC Quarter No.60, 3rd APSP, Kakinada, East Godavari District.
2. Mortha Ramadevi, W/o Abbulu, Hindu, HC Quarter No.60, 3rd APSP, Kakinada, East Godavari District

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.07-02-2025** వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao
అడ్వకేట్, కాకినాడ సెల్:9866211196

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టు కొవ్వూరు
I.A.327/2022 in O.S.340/2022

బిట్వీన్:-
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచి, కొవ్వూరు, రి॥ప్ర॥ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ **...పిటీషనర్/వాది**
Vs
1. శ్రీ కుసుమే నరశింహమూర్తి (died)
2. శ్రీ కుసుమే సరితా మార్గరేట్
3. కుమారి కుసుమే మహిమాషోలమిత్ **...రెస్పాండెంట్స్/ప్రతివాదులు**
1. శ్రీమతి కుసుమే సరితా మార్గరెట్,W/o. late నరశింహమూర్తి, డో.నెం. 13-7-11/1, 9వ వార్డు, కొత్తపేట, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
2. కుమారి కుసుమే మహిమాషోలమిత్, D/o. late నరశింహమూర్తి, డో.నెం. 13-7-11/1, 9వ వార్డు, కొత్తపేట, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
1,2, రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పై నెంబరు గ్రంథములో ప్రతివాద్లుకి మరియు పిటిషనులో రెస్పాండెంట్కు ఎన్నిమార్లు సమన్లు జారీ చేసిననూ ఉద్దేశ్యపూర్వకముగా Return చేయు చున్నందున Substitute Service గా అమలుకు శ్రీ కోర్టు వారి ఆర్డర్స్ ప్రకారం **ది.10-01-2025** తేదీన ఉదయం **10.30**ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై దావాలో/పిటిషన్‌లో మా ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావా మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

M.V.S.RAMA RAO
Advocate & Nomary
Place: Kovvur Kovvur
26-12-2024 Cell:9701707620